రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త



## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మరమత్తు పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**-జిల్లా కలక్టర్ ప్రతీక్ జైన్**

**వికారాబాద్, జూన్27 ప్రభాతవార్తః**

ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మరమ్మత్తు పనుల ు త్వరితగతిన పూర్తి చేయాలనిజిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వైద్య అధికారులకు సూచించారు. శుక్రవారం సాయంత్రం పట్టణంలోని ఏరియా ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, ఆసుపత్రి అవసర విభాగాల ు ఏర్పాటు చేసుకొని ప్రజలకు వైద్య సేవల ు అందించే విధంగా ఆసుపత్రి తీర్చిదిద్దుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఆసుపత్రిలో మరమ్మత్తులు పంచాయతీ రాజ్ ఇఇ ఉమేష్ కుమార్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరంశివారెడ్డి పెట్ లోని గోదాంను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పరిశీలించారు. నిరుపయోగంగా ఉన్న గోదాంకు సంబందించి మరమ్మత్తు ప నుల ు పూర్తి చేసి ఉపయోగములోకి తీసుకురావాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుధీర్, డిఆర్డిఏ శ్రీనివాస్, పిఆర్ ఇఇ ఉమేష్, డాక్టర్ జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

## దాహార్తిని తీర్చేందుకు తాగునీటి సరఫరాకు శ్రీకారం

**-అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్**



స్వదేవీ దర్శన్ తాగునీటి పథకానికి శంకుస్థాపన చేస్తున్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

**వికారాబాద్, జూన్ 27,ప్రభాతవార్తః** అనంతగిరికి వచ్చే పర్యాటకుల దాహార్తిని తీర్చేందుకు రూ.6 కోట్లతో తాగునీటి సరఫరా పథకానికి శ్రీకారం చుట్టామని అసెంబ్లీస్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. శుక్రవారం అనంతగిరి స్వదేశీదర్శన్ ప్రాజెక్టులో భాగంగా అనంతగిరి గుట్టపై పర్యాటకులకు త్రాగునీటి వసతి కల్పించడానికి రూ.6 కోట్లతో నూతన త్రాగునీటి సరఫరా పథకానికి మున్సిపల్ పరిధిలోని కద్చర్ల గుట్టపై శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ, వారంతంలో, సెలవురోజుల్లో పర్యాటకులు,భక్తులు అధిక సంఖ్యలో రావడం జరుగుతుందని తాగునీటి కోసంఇబ్బందులుపడకుండఉండేందుకుఈపథకానికి శ్రీకారం చుట్టామని తెలిపారు.త్వరలోనే ఈపనులు ప్రారంభించ నున్నట్లుఆయన పేర్కొన్నారు.జిల్లాకలెక్టర్ ప్రతీక్‌జైన్ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ ధాన్యం ప్రభుత్వానికి అప్పగించాలి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

**-జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 27, ప్రభాతవార్త** ః రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని సీఎంఆర్ ధాన్యంగా ప్రభుత్వానికి అప్పగించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని బాయిల్డ్, రా రైస్ మిల్లర్స్‌తో సమావేశం నిర్వాహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సిఎంఆర్ దాన్యము డెలివరీ చేయుట గురించి, రబీ సీజన్ 2024-25 సంవత్సరంలో 98,220 మెట్రిక్ ట న్నుల వరి ధాన్యము ను రైతుల నుంచి కొ నుగోలు చేసి 217 కోట్లు రైతుల ఖాతాలో జమ చేశామని తెలిపారు.2024-25 రబీ సీజన్లో 8769 మెట్రి ట న్నుల సన్నధాన్యము ు రైతుల నుంచి కొ నుగోలు చేశామని ఇట్టి వరి ధాన్యము ు రైస్‌గా మార్చి వెంటనే ప్రభుత్వంన కు చెల్లించాలని అన్నారు. సన్న బియ్యము ను తిరిగి రేషన్ కార్డుదారులకు పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. వెంటనే సన్నధాన్యము కూడా ప్రభుత్వానికి చెల్లించాలని ఆదేశించారు. ఎవరైనా ప్రభుత్వ ఆదేశాల ు ఉల్లంఘించినట్లయితే అట్టివారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి జిల్లా మేనేజర్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



చెక్కులను అందజేసిన మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్,మేడ్చల్ ఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్‌లు అందజేసిన దృశ్యం

**శామీర్‌పేట, జూన్ 27, ప్రభాతవార్తః**ఆరోగ్య సేవలు అందించటానికి చికిత్సలు పొందిన బాధితులకు సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్, మేడ్చల్ ఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్‌లు అందజేశారు. శుక్రవారం మేడ్చల్ నియోజకవర్గంలోని వివిధ మున్సిపాల్టీలకు చెందిన బాధితులకు ఆ చెక్కులను అందజేశారు. చెక్కులను అందుకున్న వారిలో జగ్గంగూడకు చెందిన పూజరి స్వామికి 37,500రూపాయలు, కొల్తూర్‌కు చెందిన తాండూరు ప్రసాద్‌కు 15వేలు, కొల్తూర్‌కు చెందిన బక్కగారి కృష్ణారెడ్డికి 60వేలు, ఉడుతల బిక్షపతిగౌడ్‌కు 25వేలు, ఉద్దెమర్రికి చెందిన ముక్కర్ల శేఖర్‌కు 55వేలు, సంపన్‌బోల్‌కు చెందిన మర్యాల లావణ్యకు 60వేలు, డబిల్‌పూర్‌కు చెందిన పి.మణికంఠకు 57,500రూపాయలు, ఆకుల వెంకటేశకు 39,500రూపాయలు చెక్కులను వారికి పంపిణీ చేశారు. మండలాల కాంగ్రెస్ నాయకులు మంద శ్రీనివాస్‌రెడ్డి, తుంకి రమేశ్, శిల్పయాదగిరి, తిరుపతిరెడ్డి, నర్సింహ్మా, పలువురు కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కొడంగల్ మున్సిపల్ కమీషనర్‌కు సన్మానం



**కొడంగల్ జూన్ 27ప్రభాతవార్త**

కొడంగల్ మున్సిపల్ కమీషనర్‌గా బలరాంనాయక్‌ను బంజారా సోదరులు శాలువాతో సన్మానించారు.కొడంగల్ మున్సిపల్ గ్రేడ్=2 కమీషనర్‌గా మళ్ళీ రీ పోస్టింగ్ కొడంగల్ మున్సిపల్‌లో అపాయింట్మెంట్ కావడం జరిగింది.ఈ సందర్భంగా గ్రేడ్=2కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కొడంగల్ బంజారా సోదరులు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ శంకర్‌నాయక్,నర్సింగ్,సోమల అద్వర్యంలో మున్సిపల్ కమీషనర్‌ను సన్మానించారు.అనంతరం తెలంగాణా ఎంప్లాయిస్ సేవా సంఘం డైరీ అవిష్కరణ నిర్వహించారు.ో బంజారా సోదరులు ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అద్యక్షులు సూర్యానాయక్,ఎస్టీసెల్‌ప్రసిడెంట్ తార్యానాయక్ ,మోతిలాల్ నాయక్,సుభాష్‌నాయక్,చందర్‌నాయక్,పాండునాయక్ పాల్గొన్నారు.

# తాండూరులో జోరుగా గంజాయి విక్రయాలు..




మీడియాకు వివరాలు వెల్లడిస్తున్న డిఎస్పీ బాలకృష్ణారెడ్డి

**పోలీసుల తనిఖీలతో వెలుగులోకి**
**ఓ యువకుడి బ్యాగులో 1.2కిలోల గంజాయి స్వాధీనం**
**వివరాలు వెల్లడించిన డిఎస్పీ బాలకృష్ణారెడ్డి**

**తాండూరు, జూన్ 27, ప్రభాతవార్త:** : వికారాబాద్ జిల్లా తాండూరులో గంజాయి విక్రయాలు జోరుగా కొనసాగుతున్నాయి. పోలీసుల తనిఖీలతో గంజాయి విక్రయాల మూటా గుట్టురట్టయితుంది. గత రెండు రోజుల క్రితం పట్టణంలోని విలియమూన్ చౌరస్తాలో పోలీసులు తనిఖీ చేస్తుండగా పట్టణానికి చెందిన ఓ యువకుడి వద్ద 1,5కిలోల గంజాయి పట్టుబడిన విషయం తెలిసిందే. తాజాగా శుక్రవారం పట్టణంలోని రైల్వేస్టేషన్‌లో తనిఖీలు నిర్వహిస్తుండగా ఓ యువకుడి బ్యాగులో 1.2కిలోల గంజాయి పట్టుబడింది. ఇందుకు సంబందించి తాండూరు పట్టణ పోలీస్టేషన్‌లో డిఎస్పీ బాలకృష్ణారెడ్డి, సిఐ సంతోష్‌కుమార్‌తో కలిసి వివరాలను వెల్లడించారు. శుక్రవారం సాయంత్రం తాండూరు పట్టణంలోని రైల్వేస్టేషన్‌లో సిఐ సంతోష్‌కుమార్, ఎస్ఐ అంబర్యా తనిఖీలు నిర్వహింస్తుండగా ఓ యువకుడు అనుమానాస్పదంగా కనిపించడంతో అదుపులోకి తీసుకొని విచారించారు. అతని వద్ద ఉన్న బ్యాగులో 1.2కిలోల ఎండు గంజాయి లబించిందని డిఎస్పీ తెలిపారు. వెంటనే యువకుడిని అదుపులోకి తీసుకొని పూర్తి స్థాయిలో విచారించగా యాలాల మండలం రాస్నం గ్రామానికి చెందిన లాల్ మహమ్మద్ అని గుర్తించి కేసు నమోదు చేయడం జరిగిందని వివరించారు. స్వాదీనం చేసుకున్న 1.2కిలోల ఎండు గంజాయి విలువ సుమారు రూ. 30వేలు ఉంటుందని తెలిపారు. అదేవిదంగా పట్టణంలో ఎవరైనా గంజాయి విక్రయాలకు పాల్పడుతున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని డిఎస్పీ సూచించారు. తనిఖీలలో పాల్గొన్న హెడ్ కానిస్టేబుల్ అంజద్, శివకుమార్, కానిస్టేబుళ్లు సాయప్ప, షబ్బీల్‌ను అభినందించారు.

## మైనర్ పిల్లలను పనిలో పెట్టుకుంటే చట్టరీత్యా చర్యలు

**-జిల్లా అదనపు ఎస్పీ పి.వి.మురళీధర్**




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు ఎస్పీ మురళీధర్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 27, ప్రభాతవార్త** ః మైనర్ పిల్లల ను పనిలో పెట్టుకుంటే చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోనున్నట్లు అదనపు ఎస్పీ పి.వి. మురళీధర్ హెచ్చరించారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర పోలీస్ ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో ఆపరేషన్ ముస్కాన్-11 పై రాష్ట్ర స్థాయి ఆన్‌లైన్ సమావేశం నిర్వహించారు. జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు, జిల్లా డిటిసి అదనపు ఎస్పీ పి.విమురళీధర్ పలు శాఖల అధికారులతో కలిసి జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ, జూలై 1వ తేదీ నుండి ఆపరేషన్ ముస్కాన్-11 ప్రారంభం కా నున్న నేపథ్యంలో ఈ వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో పనిచేసి ఆపరేషన్ ముస్కాన్ ను విజయవంతం చేయాలని ఆయన సూచించారు.

జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో కార్మిక, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ, పోలీస్,బాలల సంక్షేమ సమితి, రెవె న్యూ, విద్య, పంచాయతీ రాజ్,ఆరోగ్యశాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తప్పిపోయిన పిల్లల ను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చాలని అన్నారు. బాల్యవివాహాల ు అరికట్టాలని, పిల్లలతో భిక్షాటన చేయకుండా చూడాలని ఆయన తెలిపారు. ప్రమాదకరమైన కర్మాగారాలలో పిల్లలతో వెట్టిచాకిరీ చేయించడం చట్టరీత్యా నేరమని, బాలకార్మిక వ్యవస్థ ను నిర్మూలించాల్సి న బాధ్యత అందరిపైనా ఉందని ఆయన స్పష్టం చేశారు. =బడీడు పిల్లల ు చదువుకోనివ్వాలని, చదువుకోని వీధి బాలల ు రక్షించాలని, రోడ్డుమీద కాగితాలు, ప్లాస్టిక్ వస్తువుల ు ఏరుకునే పిల్లల ు కాపాడాలని అదనపు ఎస్పీ తెలిపారు.వారిని బాలల సంక్షేమ సమితి ముందు హాజరుపరిచి కౌన్సెలింగ్ ఇప్పించాలని, వారందరూ చదువుకునే విధంగా పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. మానవ అక్రమ రవాణా ను నిరోధించడంపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ఆపరేషన్ ముస్కాన్-11 కోసం ఎహెచ్‌టియూ ఇంచార్జ్ ఇన్‌స్పెక్టర్ షేక్ అన్వర్ పాషా ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాల ు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈబృందాలు జిల్లా అంతటా నిరంతరం తిరుగుతూ పిల్లలతో పనిచేయించుకునే వారిని గుర్తిస్తాయని పేర్కొన్నారు.

బాల కార్మికులనుపనిలోపెట్టుకున్నవారిపైచట్టరీత్యాచర్యలు తీసుకుంటామని జిల్లా అదనపు ఎస్పీ హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ వెంకటేశం, మెంబర్లు ప్రకాష్, సంగమేశ్వర్,బీఆర్‌బి కో ఇంచార్జి కాంతారావు,డీసీపీయూ శ్రీకాంత్,నరేష్ కుమార్, చైల్డ్ లైన్ రాజునాయక్,సంతోష్ రెడ్డి, ఎఎల్‌ఓ యశోద, సఖి సెంటర్ చార్జి,అంకిత, సాధన తదితరులు పాల్గొన్నారు.

## శామీర్‌పేట ఉమ్మడి మండల ఆర్యవైశ్య సంఘం



.శామీర్‌పేట ఉమ్మడి మండల ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షులుగా గట్టు హరిశంకర్ ఎన్నిక కావటంతో అభినందించిన సభ్యుల దృశ్యం

**శామీర్‌పేట, జూన్ 27, ప్రభాతవార్త**

శామీర్‌పేట ఉమ్మడి మండల ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షులుగా గట్టు హరిశంకర్‌గుప్తా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం మూడుచింతలపల్లి మండలంలోని జగ్గంగూడలోని వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఉమ్మడి శామీర్‌పేట మండలాల ఆర్యవైశ్యసంఘం అధ్యక్ష పదవికి మణిగండ్ల చంద్రశేఖర్, గంగిశెట్టి గణేశ్‌బాబు, గట్టు హరిశంకర్‌లు పోటీకి దిగి అధ్యక్ష పదవి కోసం ముమ్మరంగా ప్రయత్నం చేశారు. సంఘం సభ్యులు పెద్దలు చర్చలు జరిపి ఏకగ్రీవ ఎన్నిక చేయాలని భావించారు. వారితో చర్చలు జరిపి ఏకగ్రీవ ఎన్నికకు సహకరించాలని సూచించటంతో పోటీకి దిగిన ఆ ముగ్గురిలో అలియాబాద్ గ్రామానికి చెందిన గట్టు హరిశంకర్‌ను అధ్యక్ష పదవికి ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని నిర్ణయించటంతో ఎట్టకేలకు సంఘం సభ్యులు చర్చించి ఏకగ్రీవ ఎన్నికకు నిర్ణయించారు. ఆ తరువాత ఉమ్మడి శామీర్‌పేట మండల ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షులుగా గట్టు హరిశంకర్‌ను అందరి అభిప్రాయం మేరకు ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగిందని మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, ఎన్నికల అధికారి బెలిదె రమేశ్‌గుప్తా, జిల్లా ప్రధాన కార్యదర్శి బచ్చు నగేశ్‌కుమార్ గుప్తాలు ప్రకటించారు. త్వరలో పూర్తి స్థాయి కమిటీని ఎన్నుకోవటం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ ఉమ్మడి శామీర్‌పేట మండల అధ్యక్షులుగా పనిచేసిన కోవూరి విశ్వేశ్‌గుప్తా, మాజీ అధ్యక్షులు మణిగండ్ల కిష్టయ్యగుప్తా, చందానాగభూషణం, గంగిశెట్టి శ్రీనివాస్‌గుప్తా, ఏఎంసి మాజీ వైస్‌చైర్మన్ ఎం.నాగరాజుగుప్తా, చంద్రశేఖర్‌గుప్తా, వ్యవస్థాపక సభ్యులు కోవూరి నారాయణ, వరద రాములు, పెద్ది యాదయ్యకుమార్, తూంకుంట యాంసాని కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల సమరంలో కాంగ్రెస్ పార్టీలో సమన్వయం కుదిరేనా..?

**యాచారం,జూన్27, ప్రభాతవార్త :**

యాచారం మండలం గతమెంతో కాంగ్రెస్ పార్టీకి గణ కీర్తి కాంగ్రెస్ పార్టీ అంటే కంచుకోట లా ఉండేది నేడు పరిస్థితి అందుకు భిన్నంగా ఉందని ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు పార్టీ శ్రేణులు నాయకుల పనితీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. సమన్వయం కుదిరేదెలా అధికారం దక్కేదెలా అని కాంగ్రెస్ పార్టీ క్రియాశీలి నాయకులు కార్యకర్తలు అభిమానులు స్థానిక ఎన్నికల సమరంలో నెగ్గేదెలా అని తమ ఆలోచనలతో సతమతమవుతున్నారు. 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ ఉన్న ఎంపీపీ పదవి సాధించ లేక పోయింది నేడు తీరు మారకపోతే కాంగ్రెస్ పరిస్థితి చేజారుతుందని సమన్వయానికి సమిష్టిగా పనిచేసే నాయకత్వం రావాలని లేకుంటే ఓటమి తప్పదని పలువురు తమ అభిప్రాయాలనువ్యక్తం చేస్తున్నారు.బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు విశ్వాసముతో పనిచేస్తున్నారని వారి కార్యక్రమాలను గుర్తు చేస్తుంటే అర్థమవుతుందని అంటున్నారు.

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సమన్వయంతో అధిష్టాన సూచన మేరకు నడుచుకుంటున్నట్లు తెలుస్తుంది. ముఖ్యంగా యాచారంలో కాంగ్రెస్ పార్టీలో కుమ్ములాట తారాస్థాయికి చేరేలా ఉందని పలువురు భావిస్తున్నారు. క్రమశిక్షణ నాయకత్వంలో సమన్వయం అధిష్టాన నిర్ణయాలకు కట్టుబడి ఉండడం చాలాఅవసరం అంటున్నారు. స్థానిక ఎన్నికల్లో ముందుగా సర్పంచి వస్తే కష్టమవుతుందని ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలు జరుగుతాయని పలువురు భావిస్తున్నారు.ఎన్నికలు పార్టీ గుర్తు ఉండడంతో ముందుగా ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికలు జరుగుతాయని అందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని దీంతో కాంగ్రెస్ స్థానాలు పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. కాంగ్రెస్ నాయకుల కుమ్ములాటలతో గెలుపు బీఆర్ఎస్ బిజెపి ఇతర పార్టీలు ఏకమై కాంగ్రెస్ ను ముప్పు తిప్పలు పెట్టేయోచ్చులో ఉన్నారని ఆయా వర్గాల వారు తమ అభిప్రాయాలను వెళ్ళబుచ్చుతున్నారు. ఇప్పటికే ఆయా గ్రామాలలో సర్పంచులుగా ఎన్నిక కావాలనుకునే ఆశావాహులు పలు సేవా కార్యక్రమంలో ముందుంటున్నారు.

మరికొందరు తాము గెలవకపోయినా సరేగాని ప్రత్యర్థుల ఓటమి తమ విజయం గా భావించి పనిచేసే యోచనలో ఉన్నట్లు తెలుస్తుంది. మూడు నెలల్లో ఎన్నికలు జరుగుతాయని అందుకు ఆశావాహులు చెపకింద నీరులా ప్రచారాలు చేస్తున్నారు. రాజకీయ క్రియాశీలి నాయకుల కార్యకర్తల భవిష్యత్తు కార్యాచరణ స్థానిక సమరంలో జయ అపజయాలు దగ్గరలో ఉన్నావని వేచి చూడాల్సి ఉందని అంటున్నారు.

## సొంతింటి కల కాంగ్రెస్‌తోనే సాధ్యం

**..పీఏసిఎస్ చైర్మెన్ పి.లక్ష్మారెడ్డి**



**పెద్దేముల్, జూన్ 27, ప్రభాతవార్త:** సొంతింటి కల కాంగ్రెస్‌తోనే సాధ్యమని మాజీ డిసిసిబి చైర్మెన్. ప్రస్తుత తట్టెపల్లి పీఏసిఎస్ చైర్మెన్ పి.లక్ష్మారెడ్డి అన్నారు.శుక్రవారం పెద్దేముల్ మండలంలోని రుద్రారం, గోపాల్‌పూర్, తింసాన్‌పల్లిగ్రామాలలోఅధికారులు ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు (మార్కౌట్)వేసిలబ్దిదారులకుప్రొసిడింగ్ పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా పి.లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన ఘనత సిఎం రేవంత్ సర్కార్‌కే దక్కిందని అన్నారు. అంతేగాకుండా రుణమాఫీ, రైతుబంధు, గ్యాస్ సబ్సిడి, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిన ఘనత కాంగ్రెస్‌దేనని అన్నారు. సుస్థిర పాలన అందించడం కాంగ్రెస్‌కే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో యంపిడిఓ రతన్‌సింగ్, హౌసింగ్ డీఈ, ఏఈ, సొసైటి డైరెక్టర్ ఉప్పరిమల్లేశం, నాయకులు బొల్లం బిచ్చిరెడ్డి, ఉప్పరి వీరేశం, ఉప్పరి రవి పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**కొడంగల్ రూరల్,జూన్ 27 (ప్రభాతవార్త)**ః కొడంగల్ పట్టణంలో కొత్త 11 కేవీ విద్యుత్ లైన్ పనుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. మధ్యాహ్నం1ః30 నుంచి సాయంత్రం 5ః30 గంటల వరకు ఉడిమేశ్వరం, అప్పాయిపల్లి, మిషన్ భగీరథ, కొడంగల్ పట్టణంలోని శాంతినగర్, బస్టాండ్ మెయిన్‌రోడ్డు ఏరియా, ప్రభుత్వాసుపత్రి ఏరియా,, రావుల్‌పల్లి రోడ్డులోని లాహోటీ కాలనీ కమాన్ పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయంఉంటుందన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## రెవెన్యూ అధికారుల కాలయాపన పట్ల రైతుల ఆందోళన



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 27, ప్రభాతవార్త:**

ప్రభుత్వ భూమితో పాటు తమ పట్టా భూములను సర్వే చేసి నెలలు గడుస్తున్నా భూమి మధ్యలో హద్దులు నిర్ణయించటంలో రెవెన్యూ, సర్వే అధికారులు కాలయాపన చేస్తున్నారని బాధిత రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో బాధిత రైతులు కంసాని సుధాకర్‌రెడ్డి, రామిడి శ్రీనివాస్‌రెడ్డి, దూసరి సత్యనారాయణలు విలేకరులతో మాట్లాడుతూ తమ భూసమస్య పరిష్కారం కావటం లేదని అధికారుల నిర్లక్ష్యం వల్ల అన్యాయం జరుగుతుందని వివరించారు. మేడ్చల్ జిల్లా కీసర మండలంలోని రాంపల్లి దాయర గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబరు 617లో పది మంది రైతులకు 13.02ఎకరాల పట్టా భూమి ఉందని వారు వివరించారు. దాని పక్కనే సర్వే నెంబరు 618లో 20.26ఎకరాల ప్రభుత్వ భూమి ఉందన్నారు. ఈ భూములను సర్వే చేసి రెండింటి మధ్య హద్దు రాళ్లను ఏర్పాటు చేయాలని మండల తహసీల్దార్ అశోక్‌కుమార్‌కు, ఆర్డీఓ వెంకట ఉపేందర్‌రెడ్డిలతో పాటు కలెక్టరేట్‌లోనూ పలు సార్లు కలిసి ఈ విషయంపై ధరఖాస్తులు చేసుకోవటం జరిగిందన్నారు. మీ సేవ ద్వారా సర్వే కోసం ధరఖాస్తు చేసుకోవగా అప్పటి మండల సర్వేయర్ సునిత గత ఫిబ్రవరి 13న సర్వే చేసి హద్దులు నిర్ధారించారని, అయితే కీసర తహసీల్దార్ సర్వే సక్రమంగా జరగలేదని హద్దులను ఆర్ఐని ఆదేశించి ఆ హద్దులను తొలగించారని అన్నారు. ఆ తరువాత ఆర్డీఓ కార్యాలయంలో డిప్యూటీ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ సర్వేయర్ డిఐ సత్తమ్మ చేత మార్చి 18న మరో సారి సర్వే చేయించారని అన్నారు. అయితే మండల సర్వేయర్ చేసిన సర్వేతో డిఐ చేసిన సర్వే సరిపోవటంతో తక్షణమే డివిజన్ స్థాయి రెవెన్యూ అధికారి రంగంలోకి దిగారని అన్నారు. సత్యమ్మ సర్వేకు సంబంధించి హద్దులు నిర్ధారించకుండానే వెనక్కి రావాలని ఫోన్ చేసి ఆదేశించారని బాధిత రైతులు పేర్కొన్నారు. నెలల తరబడిగా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా అధికారులు స్పందించటం లేదని హద్దులు చూపటం లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇకనైనా అధికారులు స్పందించి ప్రభుత్వ భూమికి, పట్టా భూముల మధ్య సర్వే చేయించి హద్దు రాళ్లను ఏర్పాటు చేయాలని ఆ బాధిత రైతులు రెవెన్యూ, సర్వే అధికారులను ప్రభుత్వాన్ని కోరుతూ మొరపెట్టుకున్నారు.

## దేశవ్యాప్త సమ్మెపై సిఐటియు నోటీసు

**ఘట్‌కేసర్,జూన్27, ప్రభాతవార్త:**



4 లేబర్‌కోడ్స్‌ను రద్దు చేయాలని డిమాండ్‌చేస్తూ జూలై 9న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయు జిల్లానాయకులు చింతల యాదయ్య, మండల కార్యదర్శి ఎన్.సబితలు కార్మికులకు పిలుపు నిచ్చారు. వీలినమైన గ్రామ పంచాయతీల నుంచి వచ్చిన కార్మికులకు కనీస వేతనం అమలు కావడం లేదని మున్సిపాలిటీ నిబంధనల ప్రకారం వేతనాలను చెల్లించాలని కోరారు. ఈమేరకు వారు శుక్రవారం ఘట్‌కేసర్ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రాజేశ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సమ్మె నోటీసును అందజేశారు. జూలై 9న జరిగే సమ్మెలో అన్ని రంగాల కార్మికులు, మున్సిపాలిటీ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, భవన నిర్మాణ రంగ కార్మికులు, క్యాబ్ డ్రైవర్లు, డీసీఎం, ఆటో డ్రైవర్లు, కంపెనీలలో పనిచేస్తున్న రోజుకూలీలు సమ్మెలో పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ట్రాన్స్‌ఫోర్ట్ యూనియన్ కార్యదర్శి కడమంచి యాదగిరి, మున్సిపల్ యూనియన్ నాయకులు దానయ్య, అంజనేయులు, శారద, లక్ష్మా, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే కాంగ్రెస్‌ప్రభుత్వ ధ్యేయం


దుకాణసముదాయాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి

**ఆమనగల్లు, మే16, ప్రభాతవార్త:** రైతు సంక్షేమం, అభివృద్ధి కొరకు తెలంగాణరాష్ట్రసర్కారు విశేషంగా కృషి చేస్తుందని కల్వకుర్తి శాసనసభ్యుడుకసిరెడ్డినారాయణరెడ్డి అన్నారు. వ్యవసాయ రంగాభివృద్దే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వినూత్న పథకాలను ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు చేస్తున్నారని ఆయన కొనియాడారు. ఆమనగల్లు మార్కెట్‌యార్డు ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన దుకాణసముదాయం 8దుకాణాలను మార్కెట్‌యార్డు సెక్రటరి శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన చైర్మన్ యాట గీతనర్సింహ్మా, వైస్ చైర్మన్ గూడూరుభాస్కర్‌రెడ్డితోకలిసిశుక్రవారంఎమ్మెల్యే కసిరెడ్డి ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణరాష్ట్రంనుకాంగ్రెస్‌ప్రభుత్వం ప్రగతి పథంలోకి తీసుకు వస్తుందన్నారు. రైతురుణమాఫి, రైతుబంధు, గిట్టుబాటు ధరలతోపాటు ఉచితకరెంటు వ్యవసాయరంగా అభివృద్ధికి తోడ్పడుతుంద న్నారు. దేశంలోనేతెలంగాణరాష్ట్రంవ్యవసాయంలో అగ్రగామిగా నిలిచిపోతుందని ప్రశంసించారు. మార్కెట్‌యార్డు పాలవర్గ సభ్యులు వస్పులశ్రీశైలం, అంజయ్యగుప్త,వెంకట్‌రెడ్డి, తాళ్ళరవిందర్, జంగయ్య గౌడ్, అజీమ్,ఉదుతలయాదయ్య, నరేష్‌నాయక్, శ్యాంసుందర్‌రెడ్డి, జల్ద రమేష్, సంపత్‌కుమార్, ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, గుర్రం కేశవులు, తెల్గమళ్ల జగన్,శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, వస్పుల మానయ్య ఉన్నారు.

### అమ్మవారి శాక్తేయ మొక్కుబడుల వేలం పాట



**కడ్తాల్,జూన్ 27, ప్రభాతవార్త :**
కడ్తాల్ మండలంలోని మైసిగండి మైసమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం వేలంపాట కార్యక్రమం నిర్వహించారు. ఆలయం ఆవరణలో అమ్మవారి శాక్తేయ మొక్కుబడులు రశీదు రుసుము వసూలు చేసుకునే హక్కుల బహిరంగ వేలం నిర్వహించిన వెలంలో ఐదుగురు పాల్గొనగా మైసిగండి గ్రామానికి చెందిన రామావత్ రాజు రూ.20,80,000, ఇరవై లక్షల ఎనభై వేలకు వేలాన్ని దక్కించుకున్నారు. దేవాదాయశాఖ పర్యవేక్షకులు మోహన్ రావు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఫౌండర్ ట్రస్టీ లక్ష్మి శిరోలి వంతునాయక్, ఈఓ స్నేహలత, ఆర్చి భాస్కర్, ఉప ప్రధాన అర్చకులు మాదారం యాదగిరి, సిబ్బంది పి. కిష్ట సీనియర్ అసిస్టెంట్లు బి.చంద్రయ్య, జి.రాములు, శ్రీనివాసులు, ఎస్.శ్రీనివాసులు, జూనియర్ అసిస్టెంట్లు ఆర్. అమ్మనాయక్, ఆర్. రాజు నాయక్, అమర్ సింగ్ నాయక్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

### జగన్నాథస్వామి రథయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జూన్27 :** షాద్‌నగర్ పట్టణంలోని ఆర్టీసీ కాలనీలో జరుగుతున్న పూరి జగన్నాథ స్వామి రథయాత్ర సందర్భంగా ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్‌లు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మాజీ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, మాజీ కౌన్సిలర్ వెంకట్‌రాంరెడ్డి, మాజీ సర్పంచులు తాండ్ర విష్ణు వర్ధన్ రెడ్డి, మాజీ శేఖర్ పంతులు, యారం శేఖర్ రెడ్డి, మాజీ ఎంపిటీసీ రాంచందర్, నాయకులు బిక్షపతి, దినేష్ సాగర్, కాటసుధీర్,మధు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు బేఖాతర్
### అరచేతిలో కూలీల ప్రాణాలు



**నందిగామ జూన్ 27 ప్రభాతవార్త:** పోలీస్ స్టేషన్‌కు కూత వేటు దూరం. నిత్యం ట్రాఫిక్ నిబంధనలపై పోలీసులు తగిన సూచనలు, సలహాలు ఇస్తూ అప్రమత్తం చేస్తున్న ఈ ప్రాంతపు వాహనదారులకు ఏమాత్రం పట్టడంలేదని, అనడంలో ఈ చిత్రం చూస్తే అర్థమవుతుంది. గొర్రెలనులోపలికిదొబ్బినట్లుఊపిరాడని స్థితిలో కార్మికులను ఎంఎస్ఎన్ పరిశ్రమకు తరలిస్తున్న ట్రాలీ ఆటో వాహనం నందిగామ మండల కేంద్రంలో శుక్రవారం సాయంత్రం అగుపించింది.

### శాంతి భద్రతలపరిరక్షణ కొరకే ఫ్లాగ్ మార్చ్



**పరిగి జూన్27 ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలో పరిగి పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు కలసిఫ్లాగ్ మార్చ్ నిర్వహించారుప్రజలకు మేము న్నామనే భరోసా కల్పించేందుకే, శాంతి భద్రతల పరిరక్షణకే ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు పరిగి డీఎస్పీ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్బంగా శుక్ర వారం జిల్లా పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలచే పరిగి పోలీస్ స్టేషన్ నుంచి ప్రారంభమై గాంధీ చౌక్, బహార్ పేట్ చౌరస్తా, ఖాన్ కాలనీ, టీచర్ కాలనీ బస్టాండ్ వరకుమార్చ్‌ను నిర్వహించారు. డీఎస్పీమాట్లాడుతూప్రజలు స్వచ్ఛాయుత వాతావరణంలో ప్రజలు ఉండాలని ,ఏదైనా సమస్యలువస్తేపోలీసులనుఆశ్రయించాలనిఅన్నారు. తప్పు చెయ్యాలప్పుడు ఎవరికి తలవంచనవసరంలేదనిఅన్నారు..ఎవరైనాచట్ట వ్యతిరేకకార్యక్రమాలకు పాల్పడితేవారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. పరిగి డిఎస్పీ శ్రీనివాస్, సిఐ శ్రీనివాస్ రెడ్డి ,ఎస్సై సంతోష్ కుమార్,రాపిడ్ యాక్షన్ ఫోర్స్ అధికారులుఅసిస్టెంట్‌కమాండెట్‌జితేందర్ నందువార్ రాంచెందర్, ఇన్స్‌పెక్టర్‌రవిందర్ రోషన్,బి.రాజు,కెఆర్‌ఎస్ నాయుడు పాల్గొన్నారు.

### నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఘట్‌కేసర్, జూన్ 27, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో వర్షాకాలం దృష్ట్యా చేపడుతున్న కరెంట్ నిర్వహణ, మరమ్మత్తు పనుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గుతుందని టిజిఎస్‌పిడిసిఎల్ ఘట్‌కేసర్ సహాయ ఇంజనీర్ బి.యశ్వంత్‌కుమార్ తెలిపారు. 11 కెవి యంనంపేట్ ఫీడర్ పరిధిలోని యంనంపేట్, ఇస్మాయిల్‌ఖాన్‌గూడలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, 11 కెవి బాలాజీనగర్ ఫీడర్ పరిధిలోని బాలాజీనగర్ కాలనీల్లో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్ర 5గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని వినియోగదారులు గమనించి తమకు సహకరించాలని ఏఈ కోరారు.

# ప్రోటోకాల్ రగడ...ఆందోళన చేపట్టిన పిఏసిఎస్ చైర్మన్

**ఆమనగల్లు, మే, ప్రభాతవార్త:**
మార్కెట్‌యార్డుఆవరణలోనిర్మించినదుకాణ సముదాయం ప్రారంభోత్సవంలో ప్రోటోకాల్ పాటించకుండా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,మార్కెట్ చైర్మన్ యాట గీతనర్సింహ్మాలు తనను అవమానించారని డిసిసిబి డైరెక్టర్, పీఏసీఎస్ చైర్మన్ గంప వెంకటేశ్‌గుప్త ఆందోళన చేపట్టారు. ప్రారంభోత్సవానికి కనీసం తనను, పీఏసీఎస్ పాలకవర్గ సభ్యులను ఆహ్వానించకపోవడం శోచనీయమని, ఇది అధికార పార్టీ అహంకారతనానికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు. అధికారిక కార్యక్రమాన్ని సొంత పార్టీ కార్యక్రమంగా నిర్వహించిన ఎమ్మెల్యే కసిరెడ్డి కొత్త సంస్కృతికి తెరలేపారని ఆరోపించారు.దుకాణ సముదాయాల ప్రారంభోత్సవంలో జరిగిన అవమానికి నిరసనగా శిలాఫలకం వద్ద ఆందోళన చేపడుతున్నట్లుఆయనఆవేదనవ్యక్తంచేశారు.

ఈమేరకు శుక్రవారం మార్కెట్‌యార్డు ఆవరణలోని దుకాణాల సముదాయం శిలాఫలకంవద్ద బీఆర్ఎస్‌నేతలతోకలిసి బైఠాయించి గంప వెంకటేశ్‌గుప్త ధర్నా నిర్వహించారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రతిపక్ష నాయకులపై కక్ష్య సాధింపు చర్యగా ఆయన అభివర్ణించారు. సింగిల్‌విండో పాలకవర్గంరైతన్నలతోఎన్నుకోబడిందనే విషయాన్ని అధికార పార్టీ గుర్తెరుగాలనిగంపఎద్దేవాచేశారు.ప్రోటోకాల్‌పాటించకుండా అవమానించిన మార్కెట్‌యార్డు అధికారులపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని


మార్కెట్‌యార్డు కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న పీఏసీఎస్ చైర్మన్

గంప వెంకటేశ్ తెలిపారు. కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ దోనాదుల సత్యం, బిఆర్ఎస్ మున్సిపాలిటి అధ్యక్షుడు పత్యనాయక్, నాయకులు రమేశ్‌నాయక్, వడ్డె వెంకటేశ్, సైదులుగౌడ్, సయ్యద్‌ఖలీల్, శ్రీనునాయక్, గుత్తి బాలస్వామి, ఎనుముల రమేశ్, పరమేశ్, భాస్కర్, కాసుల కృష్ణయ్య, మహేశ్, గణేశ్, సతీష్, కిరణ్ తదితరులు ఉన్నారు.

## రెవెన్యూ అధికారులు బాధ్యతతో వ్యవహరించాలి

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జూన్27:** షాద్‌నగర్ నియోజకవర్గంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం ఎక్కువగా ఉంటుందని, అదే సమయంలో అత్యాశకు పోయి అక్రమాలకు పాల్పడడం అమాయకుల భూములను కాజేస్తే ఊరుకునేది లదని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హెచ్చరించారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ రెవెన్యూ యంత్రాంగంతో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించిన అనంతరం ఈ అంశాలపై మీడియాతో మాట్లాడారు. ఫరూఖ్‌నగర్ మండలం చిల్కమర్రి గ్రామానికి చెందిన అమాయ రైతుల భూములను వారిని తెలియకుండానే పట్టా మార్పిడిన జరిగిన రిజిస్ట్రేషన్ మోసాలపై ఎమ్మెల్యే శంకర్ ఘాటుగా స్పందించారు. నకిలీ పత్రాలను సృష్టించి మీసేవ సెంటర్ల నిర్వాహకులు కూడా ఇలాంటి అక్రమాలకు పాల్పడడం తగదని హెచ్చరించారు. అదే సమయంలో అధికారులు కూడా బాధ్యతగా వ్యవహరించాలని ఆదేశించారు. పత్రాలను సరిచూసుకోకుండా రిజిస్ట్రేషన్లు చేయడం సరికాదని మందలించారు. చిల్కమర్రి ఉదంతంలో బాధితులకు న్యాయం జరిగేలా ప్రభుత్వంతో మాట్లాడతానని, తప్పకుండా వారి భూములు వారికి దక్కుతాయని పేర్కొన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసు శాఖ అన్ని చర్యలు తీసుకుంటుందని, ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే శంకర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నాయకులు సుదర్శన్ గౌడ్, అంబటి ప్రభాకర్, మాజీ ఎంపీటీసీ శ్రీశైలం, లింగారెడ్డిగూడ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహాలు నిరుపేదలకు వరం..



**దుద్యాల్, జూన్27, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ గృహాలు నిరుపేదలకు వరం లాంటివని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేర్గు వెంకటయ్య అన్నారు. శుక్రవారం హౌసింగ్ ఏఈ వరుణ్, పంచాయతీ సెక్రెటరీ కిషన్ నాయక్ లతో కలిసి మండలంలోని ఈర్లపల్లి గ్రామానికి సంబంధించిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల ు అందజేశారు. అర్హులైన నిరుపేదల ు కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి వారికి విడతలవారీగా గూడు కల్పించే విధంగా అన్ని ఏర్పాట్ల ు చేస్తుందని తెలిపారు. పలువురు లబ్ధిదారుల ఇండ్లకు భూమి పూజ చేసి ప నులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వేణుగోపాల్, ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు రవి నాయక్, సీతారాం నాయక్, శ్రీశైలం, కృష్ణ, రాములు, మొగులయ్య కమలయ్య, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమిషనర్‌కు కాంగ్రెస్‌పార్టీ సన్మానం



**ఘట్‌కేసర్, జూన్ 27, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ పురపాలక స ంఘం కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన రాజేశ్‌ను శుక్రవారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సన్మానించారు. మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్‌ల ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి పూలమొక్కలు అందజేశారు. మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని ఆసందర్బంగా వారు కమిషనర్‌ను కోరారు. ఈకార్యక్రమంలో కీసరగుట్ట డైరక్టర్ సామల అమరేందర్, ఆర్‌బిఎస్ మాజీ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ్, మున్సిపల్ పార్టీ ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణ, సహకార సంఘం డైరక్టర్ కొమిరెడ్డి ఉదయ్‌కుమార్‌రెడ్డి, డిసిసి కార్యదర్శి ఉల్లి అంజనేయులు, మున్సిపల్ ఉపాధ్యక్షులు కోరుబోతు నాగరాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, ఎస్‌సీ సెల్ అధ్యక్షులు మోత్కుపల్లి శ్రీకాంత్, మైనారిటీసెల్ అధ్యక్షులుఎం.ఎ.ఫారూఖ్, నాయకులుకవాడిమాధవరెడ్డి,ఎం.అబ్దుల్‌ఖయ్యూమ్,ముద్దం మల్లేశ్‌యాదవ్, ఆశ్రాఫ్, శివ,గోదా సురేశ్‌యాదవ్, రూబిన్‌బాబు పాల్గొన్నారు.

## పూరి జగన్నాథ స్వామి రథోత్సవం
### పూజలు చేసిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జూన్27 :** షాద్‌నగర్ పట్టణంలోని 8వ వార్డు ఆర్టీసీ కాలనీలో గల పూరి జగన్నాథ స్వామి రథోత్సవం సందర్భంగా ఆలయంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరన, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ జగన్నాథ స్వామి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఉండాలని, రైతులు, కర్షక, కార్మికులు అన్ని వర్గాల ప్రజలు ప్రశాంతంగా ఉండాలని స్వామిని వేడుకున్నట్లు తెలిపారు. పూరి జగన్నాథుడి ఉత్సవాలు పట్టణంలో ప్రతియేటా జరపడం గొప్ప విషయమని నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు. పూరి జగన్నాథుడిని ఒరిస్సా రాష్టానికి వెళ్లి దర్శించుకోలేని వారు ఇక్కడ జరుగుతున్న వేడుకలు ఎంతో ఉపయోగకరమని అన్నారు.

### కవిత వ్యాఖ్యలపై మాజీ ఎమ్మెల్యే బక్కని ఆగ్రహం

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జూన్27 :** భారతదేశంలో ఒక పరిపాలన దక్షుడిగా పేరుగాంచిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని విమర్శించే స్థానిక తెలంగాణ జాగృతి నాయకురాలు కవితకు లేదని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు విమర్శించారు. బనకచర్ల వ్యవహారంపై స్పందిస్తూ కవిత చేసిన వ్యాఖ్యలపై బక్కని నర్సింహులు ఆగ్రహం వ్యక్తం చేశారు. లిక్కర్ దందాలో దేశ వ్యాప్తంగా తెలంగాణ పరువు తీసి తీహార్ జైలులో నెలల తరబడి చిప్పకూడు తిన్న కవిత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిపై విమర్శలకు దిగడం అవివేకమన్నారు. చంద్రబాబు నాయుడికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ బిర్యానీ తినిపించి దీనిపై అపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయడం లేదన్న కవిత విమర్శలు సరికావని అన్నారు. కేంద్ర జలశక్తి వనరుల శాఖకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిలు కూడా ఫిర్యాదు చేశారని, దీనిపై సమాలోచనలు జరుగుతున్నాయని, కేంద్ర ప్రభుత్వంతో న్యాయస్థానాలు కూడా ఈ అంశంలో న్యాయం చేయడానికి సిద్ధంగా ఉంటాయని, ఇవన్నీ పెట్టుకొని బనకచర్లపై రాజకీయ లబ్ది పొందేందుకు రవిత మాట్లాడుతున్న తీరు హాస్యాస్పదమని అన్నారు. చంద్రబాబు నాయుడిని విమర్శించే ముందు కవిత ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు. తెలంగాణ సమాజంలో లిక్కర్ చిచ్చు పెట్టిన కవిత సొంత కుటుంబాన్ని కూడా వదలకుండా చిచ్చుపెట్టి అటు పార్టీలో ఇటు సమాజంలో ప్రకంపనలు రేపుతూ పబ్బం గడుపుకునే ప్రయత్నం చేస్తున్నారని ఘాటుగా స్పందించారు.

### బిఆర్ఎస్ నేతను పరామర్శించిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి

(నందిగామ జూన్ 27 (ప్రభాతవార్త)నందిగామ మండల కేంద్రానికి చెందిన సింగిల్ విండో డైరెక్టర్,మాజీ ఎంపీటీసీ దార సురేష్ తల్లి కమలమ్మ (70) మృతి పట్ల మహబూబ్నగర్ ఎమ్మెల్సీ ఎన్ నవీన్ కుమార్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ నేతలతో కలిసి శుక్రవారం మధ్యాహ్నం నందిగామను సందర్శించి సురేష్ తల్లి మృతదేహంపై పూలమాలవేసి సంతాపం వ్యక్తం చేశారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఎమ్మెల్సీ వెంట మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, పలువురు బిఆర్ఎస్ శ్రేణులు ఉన్నారు.

### ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి




**. షాబాద్, జూన్ 27, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంత ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం షాబాద్ మండల పరిధిలోని హైతాబాద్ గ్రామంలో యునైటెడ్ వే హైదరాబాద్ ఎన్జీవో సంస్థ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పేదలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించేందుకు కార్పోరేట్ అనుపత్రులు పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ముంచుకు రావాలన్నారు. దాతలు ముందుకు వచ్చి వైద్య పేదలు చేయాలన్నారు. పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం అభినందనీయమని కొనియాడారు. మాజీ సర్పంచ్ ఖాజామియా, గ్రామస్తులు యాదయ్య, శ్రీరాములు, బురాన్, రవి, ప్రవీణ్ కుమార్, సతీష్, పాషా, బాలయ్య, షాహిద్, ఏపీ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన నిరుపేదలకు రేషన్‌కార్డులు ఇస్తాం

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, ప్రభాతవార్త, (జూన్27) : అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం నూతన రేషన్ కార్డులు ఇచ్చేందుకు దరఖాస్తులు తీసుకుందని, అర్హులైన వారికి రేషన్‌కార్డులు అందజేసేందుకు ప్రభుత్వం యంత్రాంగం సిద్ధంగా ఉండాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రెవెన్యూ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆర్డీవో ఎన్.ఆర్.సరిత నేతృత్వంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల అధికారులు హాజరయ్యారు.

సమీక్షా సమావేశం అనంతరం ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఆరు మండలాలు, రెండు మున్సిపాలిటీలకు కలిపి 23 వేల దరఖాస్తులు ప్రభుత్వానికి వచ్చాయని, ఇందులో కొందుర్గు మండలంలో 2300, నందిగామ 2800, కొత్తూరు 1400, జిల్లేడ్-చ దరిగూడ 4699, కేశంపేట 2663, ఫరూఖ్‌నగర్ 3385, షాద్‌నగర్ టౌన్‌లో 3902 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. వీటిని పరిశీలించి చిత్తశుద్ధితో ప్రతి నిరుపేదకు రేషన్‌కార్డు అందేలా చర్యలు తీసుకోవలని అధికారులను ఆదేశించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. గత ప్రభుత్వం రేషన్‌కార్డులు ఇవ్వకుండా నిరుపేదలను ఇబ్బందులకు గురిచేసిందని గుర్తు చేశారు. అదేవిధంగా రెవెన్యూ గ్రామ పంచాయతీల కోసం గుర్తించి ప్రభుత్వానికి నివేదిక అందించాలని, ప్రత్యేక గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేసి వాటికి ఎలాంటి ఆదాయం లేకుండా గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని అన్నారు. గ్రామ పంచాయతీలకు ఆదాయ వనరులను సమకూర్చే బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు. సన్న బియ్యాన్ని రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ చేస్తుండడంతో పేద ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని, అయితే స్టాక్ పాయింట్ల వద్ద, రేషన్ షాపుల్లో కొంతమంది సన్నబియ్యాన్ని తక్కువ తూకం వేస్తున్నారని, సంచులతో కలిపి తూకం వేస్తూ ఉండడంతో దాదాపు సంచికి రెండు కిలోల చొప్పున బియ్యం తక్కువగా తూకం వస్తున్నాయని ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చారని మీడియాకు వివరించారు. స్టాక్ పాయింట్ల వద్ద ఉన్న సమస్యను పరిశీలించుకోవాలని, అదేవిధంగా డీలర్లు కూడా ఎవరైనా తూకం తక్కువ వేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుదర్శన్ గౌడ్, అంబటి ప్రభాకర్, దేవేందర్, ఎలికట్ట మాజీ ఎంపీటీసీ శ్రీశైలం, లింగారెడ్డిగూడ అశోక్ తదితరులు ఉన్నారు.

## ధరఖాస్తుల సత్వరపరిష్కారం కోసం కసరత్తు

**నవాబుపేట జూన్ 27,ప్రభాతవార్త :** ప్రభుత్వం భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో ప్రజల ద్వార అందిన ప్రతి ధరఖాస్తును నిశితంగా పరిశీలించి సత్వరపరిస్కారంకోసం అధికారులు కసరత్తు ప్రారంభించామని తహశీల్దార్ బుచ్చయ్య తెలిపారు. మండల వ్యాప్తంగా ఈ నెల మూడు నుండి 19 వరకు నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో మొత్తం 589 దరఖాస్తులు అందాయన్నారు. వాటిలో 237 సర్వే నెంబర్లు అన్‌లైన్ నమోదు కోసం, 48మ్యూటేసన్ పెడింగ్ 50 డిఎస్ పెడింగ్, 57 భూమి విస్తీర్ణ సమస్యల కోసం.14 హద్దులసమస్యలు, 20 పట్టా పుస్తకంలో తప్పులు సరిచేయుట కోసం, 27 భూనిసేదం తొలగింపుకోసం, 2 ఓఆర్‌సీ కోసం, 80 సక్సెసన్ కోసం, 54 ఇతర సమస్యల కోసం రెవెన్యూ సదస్సుల్లో అధికారులకు ధరఖాస్తులు అందాయని అన్నారు. ఈ నేపథ్యంలో వాటిని క్షుణంగా పరిశీలించి పరిస్కారం చేయడానికి చర్యలు చేపట్టామని చెప్పారు. ప్రతి ధరఖాస్తును నిశితంగా పరిశీలించి చర్యలు తీసుకుకోవాలని అధికారులను ఆదేశించినట్లు ఆయన తెలిపారు. ఎట్టిపరిస్థితుల్లో సరైనా కారణం లేకుండాధరఖాస్తులనుతిరస్కరించకూడదని హెచ్చరించానని అన్నారు. పూర్తిజవాబుదారితనంతోధరఖాస్తులపరిశీలన కొనసాగుత ున్నదని చెప్పారు. ధరఖాస్తుదారులకుధరఖాస్తులపైపూర్తివివరణకు అధికారులు సన్నంధంగా ఉండాలని సూచించినట్లు తెలిపారు.

## తుల్జాభవాని దేవాలయ నిర్మాణానికి
### రూ. 21,116 విరాళం అందించిన
#### మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహ్మా రెడ్డి



**కడ్తాల్, జూన్ 27, ప్రభాత వార్త :** కడ్తాల్ మండలం కాన్గుబావి తండాలో నూతనంగా నిర్మిస్తున్న తుల్జాభవాని అమ్మవారి ఆలయ నిర్మాణానికి 21,116/ రూపాలు నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి ప్రతిఒక్కరు తోడ్పాటు అందించాలని కోరారు.మారుమూల ప్రాంతాలలో నిర్మించే దేవాలయాలకుప్రభుత్వంతోడ్పాటునందించాలనిఅన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బిక్యా నాయక్,మాజీ ఉపసర్పంచ్ పాండు నాయక్,గోప్య నాయక్,శ్రీను నాయక్,బాలు నాయక్,రాజు నాయక్, కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శ్రీకారం
### ఎమ్మెల్యే వీరపల్లి శంకర్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జూన్27 :** షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 15, 21వ వార్డుల్లో మున్సిపల్ సాధారణ నిధులు రూ.25 లక్షలతో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సీసీ రోడ్డు పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకుల చేతుల్లో అభివృద్ధికి నోచుకోని అన్ని ప్రాంతాలను యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి చేయాలని ప్రభుత్వం పనిచేస్తుందని, ఎన్నికల ముందు, ఎన్నికల తర్వాత పర్యటించిన క్రమంలో తన దృష్టికి వచ్చిన అంతర్గత రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ సమస్యలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. పట్టణాన్ని అభివృద్ధి చేసేందుకు అధికార యంత్రాంగం కలిసికట్టుగా ముందుకు వెళ్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునీత, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీఖాన్, పట్టణ పార్టీ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం, నాయకులు అగ్గనూరు బస్వం, జమ్రుద్‌ఖాన్, మహ్మద్ ఇబ్రహీం, రాజేందర్ రెడ్డి, అందె మోహన్, మహబూబ బేగం, కొప్పునూరి ప్రవీణ్, మురళీ మోహన్ (అప్పి), మన్నె రవి, జగదీష్, వాసు, యాదయ్య, బచ్చలి నరేష్, శ్రీహరి గౌడ్, శ్రీశైలం గౌడ్, బాలరాజ్ గౌడ్, మాజీ కౌన్సిలర్ మహమూదా బేగం, కట్ట వెంకటేష్ గౌడ్, మాధవులు యాదవ్, మంగ అశోక్, రవితేజ, దిలీప్, లింగారెడ్డిగూడ అశోక్ పాల్గొన్నారు.

**వార్తకు స్పందన..**
### అంగన్‌వాడి కేంద్రాన్ని సందర్శించిన సిడిపిఓ



**ధారూరు జూన్27,ప్రభాతవార్త:** మండల పరిధిలోని నర్సాపూర్ అంగన్వాడి కేంద్రాన్ని ఐసిడిఎస్ సీడీపీఓ వెంకటేశ్వరమ్మ శుక్రవారం తనిఖీ చేశారు. గురువారం వార్త దినపత్రికలో 'నర్సాపూర్ అంగన్వాడీ కేంద్రంలో కాలం చెల్లిన పాల ప్యాకెట్లు' అనే శీర్షికతో ప్రచురితమైన వార్తకు ఆమె స్పందించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ, గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆహార సరఫరాలో జాప్యం జరగరాదని, ఇలాగే నిర్లక్ష్యం వహిస్తేశాఖ పరమైనచర్యలు తప్పవని అంగన్వాడీ టీచర్ ప్రమీలను హెచ్చరించారు. ఆవెతోపాటుధారూర్‌సూపర్‌వైజర్‌శాంతాబాయి, పంచాయతీ కార్యదర్శి రేఖగౌడ్, ప్రకాష్ ఉన్నారు.

## మిషన్‌భగీరధ ప్లాంటు సందర్శన

**షాబాద్, జూన్ 27, ప్రభాతవార్త:** షాబాద్ మండల పరిధిలోని అంతారం వద్దగలమిషన్‌భగీరథప్లాంటును పంచాయితీరాజ్, అండబ్లూఎస్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎన్. శ్రీధర్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్బంగా మిషన్ భగీరథ నిర్వాహణ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నీళ్లు ఎక్కడి నుండి వస్తున్నాయి. ఎన్ని గ్రామాలకు వెళ్తుతున్నాయన్న విషయాలపై ఆరా తీశారు. ప్లాంటులోని ప్రతి భాగాన్ని అధికారులతో కలిసి తిరుగుతూ, తాగునీటి శుద్ధి యంత్రాలను పరిశీలించారు. ోమిషన్ భగీరథ ఈఎన్సీ కృపాకర్ రెడ్డి, ఎస్ఈ ఆంజనేయులు, వాటర్ గ్రీడ్ ఈఈ చల్మారెడ్డి, ఇంట్రా ఈఈ రాజేశ్వర రావు, డీఈ వెంకటేశ్వరు, ఏఈలు ప్రపుల్ల కుమార్, గంగా, ప్రియదర్శిని, పాల్గొన్నారు.

### ఘట్‌కేసర్ మున్సిపల్ కమిషనర్‌గా రాజేశ్

**ఘట్‌కేసర్, జూన్ 27, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ పురపాలక సంఘం కమిషనర్‌గా పంజాల రాజేశ్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర సచివాలయంలో సహాయ సెక్షన్ అధికారి (ఎఎస్‌ఓ)గా పనిచేస్తున్న ఆయన పదోన్నతిపై మున్సిపల్‌గా కమిషనర్‌గా వచ్చారు. 2024 అక్టోబర్ నుంచి ఘట్‌కేసర్ మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న చంద్రశేఖర్ సీడీఎంఏ కార్యాలయంకు బదిలీపై వెళ్లారు. రాజేశ్ కమిషనర్‌గా బాధ్యతలు సీ ్వకరించిన అనంతరం సిబ్బందితో సమావేశమై నిర్వహణ, పరిపాలన అంశాలు, సిబ్బంది తదితర విషయాలపై చర్చించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ మున్సిపాలిటీని అభివృద్ది పరిచేందుకు తనకు సహకారం అందించాలని ఆయన కోరారు

### కొండాపూర్‌లో విద్యార్థి అదృశ్యం

**ఘట్‌కేసర్, జూన్27, ప్రభాతవార్త:** శ్రద్దగా చదవాలని తండ్రిమందలించగా ఓవిద్యార్థి ఇంటినుంచి వెళ్లిపోయిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది .ఘట్‌కేసర్‌మున్సిపల్ కొండాపూర్‌కు చెందిన వాగేటి మల్లారెడ్డి కుమారుడు దినేష్‌రెడ్డి (14) ఈనెల25వ తేదీఉదయం 9గంటల నుంచి కనిపించకుండాపోయాడు. పాఠశాలలో 9వ తరగతి



చదువుతున్న దినేష్‌ను శ్రద్దగా చదువుకోవాలని తండ్రి మందలించగా ఇంట్లో ఎవరికి సమాచారం ఇవ్వకుండా బయటకు వెళ్లి తిరిగా రాలేదు. దీంతో దినేష్ కోసం అంతటా గాలించినా ఫలితం లేకుండా పోయింది. దినేష్ కనిపించడం లేదని తండ్రి మల్లారెడ్డి గురువారం రాత్రి 9 గంటలకు ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దినేష్ 5 అడుగుల ఎత్తు, బూడిద రంగు టీషర్ట్, ఎరుపురంగు నైట్‌పాయింట్ ధరించి ఉన్నాడని తెలిపారు. ఈమేరకు బాలుడి మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఘట్‌కేసర్ ఎస్ఐ బి.ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.